జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 29, జనవరి 2025 పేజీలు II



## ఔట్సోర్సింగ్ అధికారి చేతిలోనే పెత్తనమా...?



9లో..

అక్రమకట్టడాల కుటౌన్ ప్లానింగ్ అధికారుల నోటీసులు...

బాధితులతో మంతనాలు చేస్తున్న అవుట్సోర్సింగ్ అధికారి...

# వన్య ప్రాణులను దత్తత తీసుకున్న మంత్రి కొండ సురేఖ



హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 28, ప్రజా జ్యోతి. అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ గారు హన్మకొండ కాకతీయ జూలాజికల్ పార్క్ లోని నీల్గాయ్, సాంబార్ డీర్, చౌసింగా, అడవి దున్నలను ఒక్కోటి చొప్పున నేడు దత్తత తీసుకున్నారు. ఈ మేరకు కాకతీయ జూ పార్క్ అసిస్టెంట్ క్యూరేటర్ మయూరి హన్మకొండ రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖ నివాసానికి వచ్చి వన్యప్రాణల దత్తత ప్రక్రియను పూర్తి చేశారు.

2 లో..

## గవిచర్ల ఆదర్శ పాఠశాలలో
# పసి హృదయాలు పదిలమేనా..?

సంగెం,(ప్రజాజ్యోతి): మండలంలోని గవిచర్ల ఆదర్శ పాఠశాలను ఆనుకొని ఉన్న పల్లె ప్రకృతి వనంలో హరితహారంలో భాగంగా కోనో కార్పస్ మొక్కలను నాటారు. ఆ మొక్కలు ఇప్పుడు వృక్షాలుగా మారి ప్రాణాంతక వాయువును వెదజల్లుతున్నాయి. ఈ చెట్ల పెంపకం ఆరోగ్యానికి హానికరమని నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. నిపుణుల హెచ్చరికలతో అనేక చోట్ల ఈ చెట్లను తొలగించడం జరిగింది.

7 లో..



# గద్దర్ పై బండి సంజయ్ చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తున్నాం

**పలు సంఘాల నాయకులు డిమాండ్,**

**శాయంపేట జనవరి 28 (ప్రజా జ్యోతి :** కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ప్రజా యుద్ధ నౌక గద్దరన్న పై చేసిన వాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని భాజాపు గద్దరన్నకు క్షమాపణ చెప్పాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్)ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, ఏ బి ఎస్ ఎఫ్, ఏవైసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దరన్న ఈ దేశంలో ఉన్న మెజారిటీ ప్రజలైన బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేశారని అన్నారు. గద్దరన్న తన జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేశారని, తన సొంత లాభం కోసం తన కుటుంబం కోసం ఎప్పుడు జీవించలేదని తెలిపారు. గద్దర్ అంటేనే ప్రతి పేదవాడి గుండె చప్పుడు అని, సమాజంలో అణచివేతకు గురైన వారి గుండెలో చిరస్థాయిగా నిలుస్తాడని ఈ సందర్భంగా అన్నారు. బండి సంజయ్ బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేసుకుంటూ ప్రజలలో కుల, మత విద్వేషాలు రెచ్చగొడుతూ పరిపాలన చేయడం సిగ్గుచేటు అని




బిజెపి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. గద్దరన్నకు ఇలాంటి అవార్డులు,రివార్డులు తన కాలుగోటికి సరిపోవు అని తెలిపారు. బండి సంజయ్ గద్దరన్న ను విమర్శించే స్థాయి నీకు లేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గద్దరన్న చేసిన త్యాగం గురించి నువ్వు తెలుసుకోవాలి అన్నారు. నిస్వార్థంగా బ్రతుకుతూ సమ సమాజ స్థాపన కోసం గద్దరన్న ఎంతో కృషి చేశాడని అన్నారు. బండి సంజయ్ భాజాప్ గద్దరన్నకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల సమాజంలో ఉన్న మెజారిటీ ప్రజలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను ఏకం చేసుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య (ఏ బి ఎస్ ఎఫ్) హనుమకొండ జిల్లా నాయకులు నాలికే ప్రతాప్, బహుజన నాయకులు బొల్లెపల్లి ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొంగర విజయ ప్రకాష్, కార్యదర్శి నాలిక శ్రీకాంత్, నరేష్, బి ఎస్ ఎస్ నాయకులు మొగ్గం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణలను దత్తత తీసుకున్న మంత్రి కొండ సురేఖ



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 28, ప్రజా జ్యోతి.**

అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ గారు హన్మకొండ కాకతీయ జూలాజికల్ పార్క్ లోని నీల్గాయ్, సాంబార్ డీర్, చౌసింగా, అడవి దున్నలను ఒక్కోటి చొప్పున నేడు దత్తత తీసుకున్నారు. ఈ మేరకు కాకతీయ జూ పార్క్ అసిస్టెంట్ క్యురేటర్ మయూరి హన్మకొండ రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖ నివాసానికి వచ్చి వన్యప్రాణల దత్తత ప్రక్రియను పూర్తి చేశారు. సంవత్సర కాలానికి ఒక్కో వన్యప్రాణికి ఆహారం, సంరక్షణ కోసం రూ. 50 వేల చొప్పున మొత్తం నాలుగు వన్యప్రాణులకు కలిపి రూ. 2 లక్షలను మంత్రి సురేఖ ఆన్లైన్ లో చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, జూలలోని వన్యప్రాణులను దత్తత తీసుకోవడానికి పక్షి ప్రేమికులు, జంతు ప్రేమికులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యక్తులు,



సంస్థలు, సంఘాలు వారి వారి సామర్థ్యాన్ని బట్టి చిన్న చిన్న పక్షులు, తాబేళ్ళు మొదలు పులుల వరకు మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరం చొప్పున దత్తత తీసుకుని, వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టవచ్చిన మంత్రి సురేఖ తెలిపారు. జంతు ప్రేమికులు అటవీ అధికారులను సంప్రదించి వన్యప్రాణుల దత్తతకు సంబంధించిన మార్గదర్శకాలను అనుసరించి, వారి వారి ఇష్టానుసారం జంతువులను దత్తత తీసుకునే వెసులుబాటును అటవీశాఖ కల్పిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వన్యప్రాణుల దత్తత కోసం చేసిన చెల్లింపులకు ఆదాయ పన్ను మినహాయింపు, ఇతర ప్రయోజనాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అటవీ అధికారులకు మంత్రి సురేఖ సూచించారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

**సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం గౌడులు ఐక్యంగా పనిచేయాలి**

**జిల్లా అధ్యక్షుడు తాళ్ల సోమనారాయణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్ గౌడ్**

**కొడకండ్ల / జనగామ, జనవరి 28 (ప్రజాజ్యోతి ) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం గౌడులు ఐక్యమత్యంతో కలిసి ఉండాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తాళ్ల సోమనారాయణ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తాలోని కంఠమహేశ్వర స్వామి ఆలయంలో గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా హాజరైన తాళ్ల సోమనారాయణ గౌడ్, నర్మెట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న ఆశయ సాధనలో భాగంగా గౌడుల వృత్తిరక్షణ, సామాజిక న్యాయం, రాజ్యాధికారం కోసం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎలికట్ట విజయ్ కుమార్ గౌడ్ సారథ్యంలో గౌడ జనహక్కుల పోరాట సమితి కృషి చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గౌడులు ఐకమత్యంగా ఉండి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గీత వృత్తిలో ప్రమాదానికి గురైన వారికి తక్షణ సహాయం, మరణించిన వారి కుటుంబానికి ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గిరగాని క్రాంతి గౌడ్, కమిటీ మండల అధ్యక్షుడు దండంపెల్లి సోమయ్య, సీనియర్ జర్నలిస్టు బాల్నే వెంకటేష్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్మెట శేఖర్ గౌడ్, సొసైటీ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడిశెట్టి వెంకన్న గౌడ్, కమిటీ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల సైదులు, ఉపాధ్యక్షుడు బాల్న మహేందర్, నూనెముంతల ఎల్ల గౌడ్, నల్లమాస యాకన్న గౌడ్, యువజన అధ్యక్షుడు కోల నరేష్ గౌడ్, పెద్దవంగర మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్, సొసైటీ ప్రధాన కార్యదర్శి దూలం సతీష్ గౌడ్, మామిడి మల్లయ్య గౌడ్, నర్మెట రాముగౌడ్, ఐల వెంకన్న గౌడ్, కేజీ కేస్ మండల అధ్యక్షుడు పనస చంద్రమౌళి గౌడ్, సీనియర్ గౌడ సంఘం నాయకులు నర్మెట సోమయ్య గౌడ్, కోటగిరి సోమయ్య గౌడ్, వడపల్లి రమేష్ గౌడ్, పనస ఐలయ్య గౌడ్, బుర్ర వెంకన్న గౌడ్, కూటికంటి సమ్మయ్య గౌడ్, ఎరుకల ఐలయ్య గౌడ్, వీరగోని రామ్ లక్ష్మణ్ గౌడ్, కోల మహేందర్ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# అధ్యక్ష పీఠంపై బీజేపీ నాయకుల అసంతృప్తి

**వర్ధన్నపేట జనవరి 28 (ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట నియోజకవర్గ బిజెపి పార్టీలో అసంతృప్తి లుకలుక ఆడుతున్నాయి. అగ్ర నాయకత్వంపై అసంతృప్తితో స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీకి షాక్ ఇవ్వనున్నట్లు ద్వితీయ శ్రేణి నాయకులు గుసగుసలాడుతున్నారు. స్థానిక నాయకత్వం తో పాటు నియోజకవర్గంలో ఐక్యత లేకపోవడంతో పార్టీలో అంతర్గతంగా కుమ్ములాటలు ఐక్యత లోపించి విమర్శించుకునే స్థాయికి రావడం రహస్య భేటీకి కారణంగా తెలుస్తుంది .వర్ధన్నపేట నియోజకవర్గం లో డివిజన్ మండలాల నాయకులు కార్యకర్తలు అగ్రనాయకత్వంపై అసంతృప్తితో రహస్య భేటీ జరిగినట్లు గుసగుసలు ప్రధానంగా మండల అధ్యక్ష పీఠం ఎన్నో సంవత్సరాల నుంచి కష్టపడి పనిచేసిన కార్యకర్తలను కాకుండా అధికార పైరవీల కు చోటిస్తూ కార్యకర్తలను పట్టించుకోవడంలేదని అసంతృప్తి మెండుగా ఉండడమే ప్రధాన కారణంగా తెలుస్తుంది. ఇటీవల జరిగిన వరకు జరిగిన మండల అధ్యక్ష మరియు డివిజన్ అధ్యక్ష పదవుల ఎన్నికల విషయంలో ముఖ్య నాయకులు వారి అనుచరులకే పదవులు కట్టబెట్టడం కష్టపడి ఎన్నో సంవత్సరాలుగా పార్టీ జెండా మోసిన కార్యకర్తలను పరిగణలోకి తీసుకోకుండా మండల అధ్యక్షులను డివిజన్ అధ్యక్షులను నియమించారని అందుకే రహస్య భేటీ నిర్వహించుకొని అందరు కలిసి సమిష్టి నిర్ణయం తీసుకొని పార్టీ నాయకత్వానికి తమ అసంతృప్తిని తెలియజేయాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటు ఎన్నికల్లో పార్టీకి కష్టపడి పని చేసిన వారిని గుర్తించకుండా ఎన్నడు జెండాలు పట్టుకొని తిరగని వారిని ఇతర పార్టీల నుంచి కొత్తగా చేరిన వారిని మాత్రమే అధ్యక్షులుగా నియమించారని అసంతృప్తి తోటే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో ముఖ్య కార్యకర్తల బూత్ అధ్యక్షుల అభిప్రాయ సేకరణలు జరిపిన వారి అభిప్రాయం కూడా పరిగణలోకి తీసుకోకుండా ఒంటెద్దు పోకడలతో వర్ధన్నపేట నియోజకవర్గంలో తమ కుటుంబ సభ్యులకు మరియు తమ అనుచరులను పదవిలో నియమించుకోవడం ఏంటని ముఖ్య కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. పార్టీ ముఖ్య నాయకుల విధానం ఇలానే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తమ రాజకీయ భవిష్యత్తును ఎలా మలుచుకోవాలో తమకు తెలుసునని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలు మారి .అయినా తమ అభ్యర్థులను గెలిపించుకుంటామని వారు తమ అభిప్రాయం లో ఉన్నట్లు పలువురు గుసగుసలాడారు

# గద్దర్ పై చేసిన వ్యాఖ్యలు బండి సంజయ్ వెనక్కి తీసుకోవాలి

**బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**

**టేకుమట్ల జనవరి 28 (ప్రజాజ్యోతి న్యూస్ :** పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడు గద్దర్. తెలంగాణ ఉద్యమంలో తన మాట పాట ఆటతో యావత్ తెలంగాణ సమాజాన్ని సంఘటితం చేసిన యుద్ధనౌక గద్దర్ అని కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలి... లేకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదు. బండి సంజయ్ తాను కేంద్రం మంత్రిని అనే విచక్షణ మరిచి గల్లి స్థాయి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు.తెలంగాణ భావజాలం,తెలంగాణ అస్తిత్వం,పేదల పక్షాన పోరాడిన పోరాటయోధుల పై బిజెపికి ఎంత ద్వేషముందో మీ మాటలను బట్టి అర్థమవుతుంది. నీ వ్యాఖ్యలను బట్టి చూస్తే భవిష్యత్తులో ఈ దేశంలో ఆర్ఎస్ఎస్,బిజెపి భావజాలం ఉన్నవారికే ఏ ప్రతిభ పురస్కారాలు అయినా ఇస్తాం... ఎలాంటి అవినీతికి పాల్పడినా వాషింగ్ పౌడర్ నిర్మా సర్టిఫికెట్ ఇస్తాం అనే లాగా ఉన్నాయి. కనీస జ్ఞానం లేని నీలాంటి అజ్ఞానికి కరీంనగర్ బిడ్డలు ఓటు వేయడం,దరిద్రం కొద్దీ నీకు మంత్రి పదవి ఇవ్వడం తెలంగాణ ప్రజల కర్మ గద్దర్ గురించి మాట్లాడే స్థాయి అర్హత లేని బండి సంజయ్.. బేషరతుగా గద్దర్ కి,తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి తన వ్యాఖ్యలు ఉపసంహరించు కోవాలని.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు.



# సామాజిక భాధ్యతతో ప్రజా సంఘాలు పనిచేయడం అభినందనీయం..!





**– మాజీ ఎంపిపి కందగట్ల కళావతి**

**సంగెం,(ప్రజాజ్యోతి):** మహిళలు కుటుంబ అభివృద్ధిలోనే కాకుండా సమాజంలో కూడా గౌరవస్థితిలో ఉన్నారని మాజీ ఎంపిపి కందగట్ల కళావతి అన్నారు.మంగళవారం రోజున సంగెం మండల పద్మశాలి భవన్ లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఆధారిత సంఘాల నాయకులకు లింగాధారిత హింస నివారణ,పరిష్కారాల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎంపిపి హాజరై మాట్లాడుతూ..సామాజిక చైతన్యంలో ముఖ్య పాత్ర వహిస్తూ గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తూ,అభివృద్ధికి సహకరిస్తున్నారని,మహిళా సమస్య లను,కుటుంబ సమస్యలను కూడా గుర్తించి నివారించాలని అన్నారు.అలాగే మహిళ పైన,ఆడపిల్లల పైన జరుగుతున్న దాడులు,హింస ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని,ప్రశ్నిచాలని,ప్రతిఘటించాలని అన్నారు.గ్రామాలలో కుటుంబ హింసకు కారణాలను,సహకరించే వ్యవస్థలను అందరికి తెలియజేయాలని అన్నారు.సంస్థ సమస్యలలో ఉన్న మహిళలకు వృత్తి నైపుణ్య కార్యక్రమాలు,అవసరం అయినా కుటుంబాలకు కౌన్సిలింగ్,హక్కులు కల్పించడానికి న్యాయ సహాయం,అందిస్తున్నారని అన్నారు.ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర మాట్లాడుతూ..మహిళా సమస్యల పై అందరు మాట్లాడాలని,పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.మహిళలకు సహకారం అందించి రక్షణ కల్పించే వ్యవస్థపై సమన్వయంతో సమస్యలతో,హింస కు గురైన మహిళలకు గ్రామస్థాయి మహిళా సహాయత కమిటీలు అండగా నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగెం మండలం కమ్యూనిటీ లీడర్స్,సంస్థ క్లస్టర్ కో ఆర్డినేటర్ వనిత పాల్గొన్నారు

# జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యం

## ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ



మహాముత్తారం జనవరి27. ప్రజాజ్యోతి: ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542 , ఆధ్వర్యంలో కాళేశ్వరం జోనల్ పరిధిలో చదువు ౹ఆనందించు ౹-అభివృద్ధి చెందు ప్రోగ్రాం మహాముత్తారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల జ్యోతి శంకరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మెరుగైన సమాజాన్ని తయారు చేయడమే తమ ధ్యేయమని జ్ఞాన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఇందులో బాగాస్తుడేనని ఈ సంస్థ తమ ఒక్కరిది కాదని అందరికీ సంబంధించిందని తెలిపారు. మహానీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని పే బ్యాక్ టు ద సొసైటీని అవలంబించాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పఠన సామర్థ్యం పెంపొందించడానికి, విద్యార్థుల్లో సృజనాత్మకత, అంతర్గత శక్తులను వెలికి తీయడానికి ప్రతి విద్యార్థికి వ్యక్తి గతంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ విలువైన పుస్తకాలను అధ్యయనం చేసిన 15 రోజుల తర్వాత విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రైజ్ మనీ అందించటం జరుగుతుందని సొసైటీ సభ్యులు తెలియజేశారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని జ్ఞానాన్ని ,బహుమతులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ కాటారం సబ్ డివిజన్ అధ్యక్షులు గంధం రాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం లావుద్య ప్రకాష్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, కాటారం సబ్ డివిజన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి చకినాల మహేందర్, ఉపాధ్యాయులు రామ్ సింగ్, దేవి సింగ్,మంజుల, సొసైటీ మండల అధ్యక్షులు రామగిరి రాజు , రైతు విభాగం జోనల్ అధ్యక్షులు లింగమల్ల వెంకటస్వామి, జిల్లా నాయకులు లింగమల్ల పోచయ్య,గంధం లచ్చయ్య, లింగమల్ల చిన్న రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీతకార్మికుడు మృతి



**భీమదేవరపల్లి జనవరి 28 ప్రజాజ్యోతి....**మండలం లోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో మంగళవారం విషాద సంఘటన చోటుచేసు కుంది. తాటి చెట్టు నుంచి కింద పడి ఓ గీతకార్మికుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కొక్కిసరాజు(37) రోజువారిగా తాడి చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో చెట్టు పైన పాము కనపడడంతో భయాందోళనలకు గురై అదుపుతప్పి కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు.బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా బంధువులు ప్రభుత్వాన్ని కోరారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు పట్ల హర్షం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వరించడం పట్ల ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఏపీ తెలంగాణలో ఆయన చేసిన సామాజిక సేవలకు అత్యంత ప్రతిష్టాత్మకమైన పురష్కారం లభించిందని అన్నారు.ఎస్సీ వర్గీకరణకు 30 ఏళ్ళుగా అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో అవమానాలను తట్టుకొని వర్గీకరణ కోసం బాటలు వేసిన మందకృష్ణ మాదిగ కృషి పట్టుదలకు అవార్డు వరించిందని తెలిపారు. మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించి మాదిగలకు,మాదిగఉప కులాల హక్కులకై ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమ నాయకుడు,ప్రభుత్వ పథకాలు ఉద్యోగాలు అన్ని వర్గాల ప్రజలకు దక్కాలని చేసిన మందకృష్ణ మాదిగ పోరాటాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ 108 సేవలను అందించడానికి మందకృష్ణ మాదిగ కారణమని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్ రెడ్డి శాసనసభలో తెలిపారని గుర్తు చేశారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృష్ణ మాదిగ ఎంత కృషి చేశారన్నారు.ఆరోగ్యశ్రీ వికలాంగుల పెన్షన్ పోరాడి సాధించిన ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కుతుందని కాడపాక శ్యాం మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కేంద్ర మంత్రులు అమిత్ షా కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# మాట ఇచ్చాం అమలు చేశాం

### రైతుల ఖాతాలో జమ అవుతున్న "రైతు భరోసా" అమౌంట్

### రైతు సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీటలిబి

**కొత్తగూడ జనవరి 28(ప్రజాజ్యోతి)**



జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడిందని ఇచ్చిన హామీలలో భాగంగా జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన డబ్బులను జమ చేస్తామని పేర్కొన్న రేవంత్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారమే సోమవారం నుంచి రైతు ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేస్తుందన్నారు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన %దీ=హా% రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని %దీ=హా% చేసిన అప్పుకు సంబంధించి నెల నెల వడ్డీ చెల్లిస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరోపక్క రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుబడి ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు

# మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య కుమారుని పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, జనవరి 28, ప్రజా జ్యోతి.**



రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బోనగిరి ఉప్పలయ్య కుమారుడు బోనగిరి సందీప్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఎల్ బి నగర్ సుప్రజ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేసుకోగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్..ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఎస్ .టి.యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సురేంద్ర రాథోడ్ నాయక్,కాట్రపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి ఎస్సై రవి కుమార్

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై రవి కుమార్ అన్నారు. మంగళవారం రోజున నర్సంపేట బస్ స్టేషన్ ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేశారు,ఈ సందర్భగా ఆయన ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన పత్రాలు మరియు హెల్మెట్ తో ప్రయాణం చెయ్యాలి అని సూచించారు. హెల్మెట్ తో ప్రయాణం మీకు మీ కుటుంబానికి రక్షణగా ఉంటుంది అని వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.



# రోడ్డు నియమ నిబంధనలను పాటించండి

## జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 28**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం- 2025 లో భాగంగా తెలంగాణ జెన్కో, కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ చే ల్యూర్ లో మంగళవారంఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు మరియు రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేపించినట్లు జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని తెలిపారు. రహదారి ప్రమాదాలకు ముఖ్య కారణాలు మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని, అందులో ముఖ్యంగా రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని ఆయన తెలిపారు. అతి ముఖ్యంగా ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్ , నెగ్లిజెంట్ అండ్ ర్యాష్ డ్రైవింగ్ , డ్రంక్ అండ్ డ్రైవ్,సెల్ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని



స్పష్టంచేశారు.రోడ్డుపై నడిచే ప్రతి వ్యక్తి ఇది ఒక సమిష్టి బాధ్యతగా భావించి నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ సెక్యూరిటీవింగ్ ఇన్చార్జ్ రఘుపతి , అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుందర్ లాల్ , శ్రీనివాస్ , కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కూలీలు సురక్షితంగా ప్రయాణించాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 28,** వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు ప్యాసింజర్ వాహనాలలోనే సురక్షితంగా ప్రయాణించాలని ఎస్సై జి శ్రావణ్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం గూడ్స్ వాహనాలలో వెళ్తున్న కూలీలకు రోడ్డు భద్రత నియమాలను వివరించారు. పరిమితికి మించి గూడ్స్ వాహనాలలో ప్రయాణించడం వల్ల రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని తద్వారా ఎలాంటి ఇన్సూరెన్స్ చెల్లదని వారికి తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని అలా చేసిన యజమానులపై కేసులు నమోదు అవుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మధుసూదన్ కానిస్టేబుల్ సందీప్ సురేష్ నాగరాజు శ్రావణి పాల్గొన్నారు

# హమాలీ కార్మిక సంఘం సమస్యలను పరిష్కరించాలి

**లారీలను అడ్డుకున్న బొగ్గు టార్పాలిన్ లెవెలింగ్ హమాలీ కార్మిక సంఘం**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 28:** గణపురం మండలం పరుశురాంపల్లి ఓసి3 లో తాము శ్రమదోపిడికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ బొగ్గు టార్పాలిన్ లెవెలింగ్ హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బొగ్గు లారీలను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ భూపాలపల్లి ఓసి 1 ఓసి టు గనుల్లో ప్రతి లారీకి రూ. 150 చెల్లిస్తున్నారని ఓసి త్రీ లో మాత్రం కేవలం 100 రూపాయలు చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములను సింగరేణి అప్పగించి కూలీలుగా మారాల్సిన పరిస్థితి వచ్చినప్పటికీ తమకు అండగా నిలవాల్సిన సింగరేణి అధికారులు దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థకు భూములు ఇవ్వడం వల్లే మాకు ఈ పరిస్థితి ఏర్పడిందని కనీసం మా సమస్యలను పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. సమీపంలోని రెండు ఓసి గనుల్లో ఒక్కో లారీకి 150 చెల్లిస్తున్నా ఓసి త్రీ లో మాత్రం మా పట్ల పూర్తి వివక్ష చూపిస్తున్నారని అన్నారు. తాము పనిచేసే చోట కనీస వసతులు కూడా లేవని



కూర్చునేందుకు సరైన స్థలం లేదని షెడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చిన అధికారులు స్పందించడం లేదని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు తమ సమస్యను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చెవు రాజు మోహన్ రెడ్డి పి రాజయ్య సిహెచ్ రాజయ్య సిహెచ్ కుమార్ కే ఐలయ్య కటుకూరి సమ్మిరెడ్డి బి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళు లో గణపురం, రేగొండ మెడికల్ ఆఫీసర్ల పూజలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 28**

గణపురం గ్రామంలో గల కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అల్లూరి అనూష, రేగొండ ఆరోగ్య



కేంద్రం వైద్యురాలు హిమ బిందు లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు.

# ఆర్ ఓ ప్లాంటును బహూకరించిన పూర్వ విద్యార్థులు

**టేకుమట్ల జనవరి 28 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో గత నెల డిసెంబర్ 29వ తారీకు 1987- 88 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ దాదాపు 40 సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆనాటి పాత జ్ఞాపకాలు నెమరుసుకొని ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా రోజంతా ఆనందంగాగడిపి ఆ చిన్ననాటి తీపి గుర్తులను,చిలిపి చేష్టలను,ఆటలను, పాటలను వెలకట్టలేని ఆ మధురస్మృతులను, ఒకరికొకరు గుర్తు చేసుకున్నారు. అనంతరంజరిగిన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా మాట్లాడుతూమనకు విద్యాబుద్ధులను అందించి ఎంతోఉన్నత స్థాయిలోనిలబెట్టిన ఈ పాఠశాల కు ఏదో విధంగాశాశ్వత సహాయంచేసి ఈ బడి రుణం కొంతైనా తీర్చుకోవాలని ఏకగ్రీవంగా అందరూ నిర్ణయించుకొన్నారు. దాదాపు 40 వేల రూపాయలు ఖర్చు చేసి పిల్లలు దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటుచేసి ఆ బ్యాచ్ సభ్యులు అయినటువంటి రమాదేవి,రవీంద్రచారి స్వయంగా విచ్చేసి అందరి సమక్షంలో ఈ ప్యూరిఫైయర్ మిషన్ ప్రారంభించారు. ఇంత గొప్పసాహసంచేసి పిల్లల దాహార్తిని తీర్చినందుకు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్




రెడ్డి,మాజీ ఎంపిటిసి ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి,పుప్పాల రాజు,గ్రామఅభివృద్ధి కమిటీఅధ్యక్షులు దాసారపు సదానందం ఆ పూర్వ విద్యార్థులకు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి మరికొన్ని 10 తరగతి బ్యాచిలు ముందుకు వచ్చి మనం చదివిన బడికి ఆర్థిక సహాయం చేస్తూ చేయూతనందించాలని మనస్ఫూర్తిగా కోరుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు మల్లయ్య,గంపల స్వామి,రామ్ చందర్, దేవేందర్,పూర్వ విద్యార్థులు నేరెళ్ల తిరుపతి,నిడిగొండ వెంకట్ స్వామి,పెరకారి రమాదేవి,తదితరులు పాలుగోన్నారు.

# రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి!

**- గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్**

**సిఎం రేవంత్ రెడ్డి,కేబినెట్ మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**

**గార్ల, జనవరి 28(ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతాంగానికి రైతు భరోసా నిధులు వారి ఖాతాల్లో జమ చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం గార్ల నెహ్రూ సెంటర్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల,ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రైతాంగానికి రైతు భరోసా నిధులు వారి ఖాతాల్లో జమ చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం గార్ల మండల కేంద్రంలో నెహ్రూ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని ఇందిరమ్మ రాజ్యంలో రైతులు, మహిళలు, కార్మికులు, సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఇల్లందు శాసనసభ్యుడు కోరం కనకయ్య ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి కి క్యాబినెట్ మంత్రులకు పాలాభిషేకం, పెద్ద ఎత్తున సంబరాల కార్యక్రమం గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు, పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా బిఆర్ఎస్ తండా గ్రామాన్ని ఎంపిక చేసి, ఈ రోజున పుల్లూరు రెవిన్యూ పరిధిలోని 2301.32 గుంటలు గాను 1096 రైతుల ఖాతాలో 1,38,56,621 రూపాలు రైతు భరోసా జమ చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమంను పుల్లూరు ఉమ్మడి పంచాయతీ, మండల రైతులతోపాటు, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ పార్టీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున రైతు సంబరాలు జరిపారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**భాజపా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్**

**పాలకుర్తి జనవరి 27( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తుందని భాజపా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం భాజపా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలు సంక్షేమ పథకాలు ఎప్పుడు అందిస్తుందని చూసి సంవత్సరం గడిచిన సంక్షేమ పథకాలు మాత్రం ప్రజలకు చేరలేదని అన్నారు, పైలట్ ప్రాజెక్టు పేరుతో సంక్షేమ పథకాలను ప్రతి మండలంలో కేవలం ఒక్క గ్రామానికి మాత్రమే పరిమితం చేశారని, అర్హులైన వారందరికీ పథకాలు అందలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, తీసుకున్న ఏ నిర్ణయం కేవలం స్థానిక సంస్థల ఎన్నికలకు వేసే ఎత్తుగడ అన్నారు. రైతు భరోసా పూర్తి సమాచారం ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ అందరికీ భరోసా డబ్బులు ఇవ్వకుండా కేవలం పైలట్ ప్రాజెక్టు పేరు పెట్టడం సమంజసం కాదని ఆత్మీయ భరోసా పేరు మీద నిరుపేద మహిళలకు 12 వేల రూపాయలను అర్హులు కాకుండా ఈస్టారీతిగా వ్యవహరిస్తున్నారని, ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసి ఉండాలని నిబంధన సరైనది కాదని, అర్హులైన ప్రతి పేద మహిళలకు ఈ పథకం చేరేలా చూడాలని తెలిపారు. గ్రామసభలు తూతూ మంత్రంగా అర్హుల జాబితాను చదివినట్లుగా ప్రజలను నమ్మించారు తప్ప వారికి ఒరిగిందేమీ లేదని కేవలం కాలయాపన కోసమే మాటలు మారుస్తూ ఉన్నారని తెలిపారు. పేదల పక్షాన భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు.



# పోలీసు అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించాలి

**కేసుల విచారణలో జాప్యం తగదు జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 28 (ప్రజా జ్యోతి)**



పోలీసు అధికారులంతా బాధ్యతారహితంగా వ్యవహరించాలని కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో అధునాతన సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని ఎస్పి పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఈ నెల 30న ఉచిత పిల్లల గుండె వైద్య శిబిరం

**– డిఎం అండ్ హెచ్ ఓ డా. బి సాంబశివరావు**



**వరంగల్ సిటీ, జనవరి 28 (ప్రజాజ్యోతి):** ఈ నెల 30వ తేది గురువారం ఎంజీఎం హాస్పిటల్ లో ఉచిత పిల్లల గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం ఆర్ బి ఎస్ కే, డి ఈ ఐ సి మరియు అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గుండె సంబంధిత సమస్యలు ఉన్నటువంటి 0 నుంచి 18 సం. పిల్లలకు ఉచిత 2డి ఎకో వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.ఈ వైద్య శిబిరం పిల్లల ఓపి విభాగం పైన డిఈఐసి సెంటర్ నందు ఉ.9 గంటల నుండి సా.5 గంటల వరకు కొనసాగుతుంది. కావున వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వారందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డా.బి.సాంబశివరావు కోరారు.

# బొలుగొడ్డు విమలాదేవి కి నివాళి అర్పించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ సిటీ, జనవరి 28 (ప్రజాజ్యోతి):**



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేటకు చెందిన మాజీ కార్పొరేటర్, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బొలుగొడ్డు సారయ్య సతీమణి విమలాదేవి సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ మంగళవారం వారి నివాసానికి వెళ్లి విమలాదేవి మృతదేహం వద్ద పుష్పగుచ్చం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం బోలుగొడ్డు సారయ్య మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి వివరాలను అడిగి తెలుసుకొని మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్లు కేడల పద్మ జనార్ధన్, కత్తెరశాల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి, సోషల్ మీడియా కన్వీనర్ సోమ లక్ష్మి, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం, డివిజన్ నాయకులు బోలుగొడ్డు అనిల్, కర్ర కుమార్, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, పోషాల మల్లికార్జున్, జింక రమేష్, వనం వేణు, శంకేసి అనిల్, మజ్జిగ తిరుమల్, బండ్ల ప్రవీణ్, వడ్డే శిరీష్, విలాసాగరం రమేష్, ఉప్పునూతల శివ, బొల్లికొండ విజయలక్ష్మి, బక్కి కల్పన, వనం లావణ్య, చిట్ల హేమలత తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమం ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**రాయపర్తి, జనవరి 28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన పార్టీ నాయకులు, మండల ప్రజలు. రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా చేపడుతున్న ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, చిత్రపటానికి మరియు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటాల కు పాలాభిషేకం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సంబరాలు చేసుకున్న కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాయపర్తి మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు,రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ,రైతు భరోసా, చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,గడిచిన పది ఏళ్లలో గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు,కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల తో ప్రభుత్వం నిరుపేదల పక్షపాతిగా నిలిచిందని తెలిపారు, రానున్న రోజుల్లోనే మిగతా అన్ని గ్యారెంటీలు అమలు చేసి, ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నదని తెలిపారు.

# రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి!

**– గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్**

**సిఎం రేవంత్ రెడ్డికేబినెట్ మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**

**గార్ల, జనవరి 28(ప్రజా జ్యోతి)**



తెలంగాణ రైతాంగానికి రైతు భరోసా నిధులు వారి ఖాతాల్లో జమ చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం గార్ల నెహ్రూ సెంటర్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల,ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.తెలంగాణ రైతాంగానికి రైతు భరోసా నిధులు వారి ఖాతాల్లో జమ చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం గార్ల మండల కేంద్రంలో నెహ్రూ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని ఇందిరమ్మ రాజ్యంలో రైతులు, మహిళలు, కార్మికులు, సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఇల్లందు శాసనసభ్యుడు కోరం కనకయ్య ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి కి క్యాబినెట్ మంత్రులకు పాలాభిషేకం, పెద్ద ఎత్తున సంబరాల కార్యక్రమం గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు, పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా బిఅర్ఎన్ తండా గ్రామాన్ని ఎంపిక చేసి, ఈ రోజున పుల్లూరు రెవిన్యూ పరిధిలోని 2301.32 గుంటలు గాను 1096 రైతుల ఖాతాలో 1,38,56,621 రూపాలు రైతు భరోసా జమ చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం ను కావున ఈ కార్యక్రమంలో పుల్లూరు ఉమ్మడి పంచాయతీ, మండల రైతులతోపాటు, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ పార్టీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున రైతు సంబరాలు జరిపారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**వర్ధన్నపేట జనవరి 28 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మహిళ వైద్యం కోసం వచ్చి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మృతి చెందినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు బాధితుల వివరాల ప్రకారం వర్ధన్నపేట ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గర్భ కోశ చికిత్సకు ఆసుపత్రికి రాగా ఆపరేషన్ చేసి నాలుగు రోజులు అయినప్పటికీ మహిళ ఆరోగ్యంగానే ఉండి మంగళవారం రోజున తెల్లవారుజామున మృతి చెందిడం ,పై పలు అనుమానాలతో వర్ధన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మృతురాలి భర్త ఆరోగ్యం తెలిపారు. స్థానిక ఎస్సై చందర్ ను వివరణ కోరగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు వాస్తవమేనని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చందర్ తెలిపారు మృతురాలికి ముగ్గురు కుమారులు భర్త ఉన్నారు..



# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎస్సై పరమేష్,**

**శాయంపేట జనవరి 28 ప్రజా జ్యోతి :** రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్సై పరమేష్ అన్నారు. పరిమితికి మించి తీసుకెళ్తున్న కూలీల ఆటోలు ప్రమాదాలకు గురవుతున్నాయని కూలీలను తీసుకెళ్తున్న ఆటోలను ఆపి ఫైన్ లు విధించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరు కూడా పరిమితికి మించి తీసుకెళ్లకూడదని డ్రైవర్లకు హెచ్చరించారు.



# బాలికల సాధికారితే దేశాభివృద్ధికి పునాదిజెండర్ స్పెషలిస్ట్ రమాదేవి

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** జెడ్పిహెచ్ఎస్ గురజాల పాఠశాలలో బేటి బచావో బేటి బడావో పథకం అవగాహన కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు పి అర్ పిత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి విచ్చేసిన జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆడపిల్లలు పట్టుదలతో చదువు కుంటే సాధించలేనిది లేదని అన్నారు చదువు జీవితానికి వెలుగునిస్తుందని బాలికలు చదువు ద్వారా సమాన అవకాశాలు పొందవచ్చని చదువు ద్వారానే బాలికా సాధికారిక సాధ్యమవుతుందని వివరించారు. మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా దుష్ప్రభావాలకు లోను కావద్దని లౌకిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకొని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని అది చదువు ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం బాలల అక్రమ రవాణా ఆడపిల్లల హక్కుల గురించి అవగాహన కల్పించారు హెల్ప్ లైన్ నంబర్స్ 100,1098,181.112,14567,155326,193 సవివరంగా తెలియజేశారు పరిశుభ్రతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని అంటూ పౌష్టిక ఆహార గురించి వివరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి అర్



పిత మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో రాణించడానికి చక్కటి అవకాశాలు ఉన్నాయని అవకాశాల నందిపుచ్చుకోవడానికి చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పట్టుదలతో చదువుకొని అత్యున్నత స్థానాలకు చేరుకొంటేనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఉద్బోధించారు జెడ్ పి హెచ్ ఎస్ గురిజాల బాలికలు చదువుతోపాటు సహ పాఠ్యఅంశాలలో ముందున్నారని ఇది వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ చంద్రశేఖర్ ఏ చంద్రకళ ఎం నాగరాణి ఎండి రాయబోస్ వి రవికుమార్ బి రవీందర్ బి రమేష్ ఎం రాజేష్ సిహెచ్ సంతోష్ డి రమేష్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# న్యూ డెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో పలువురి చేరిక


**కొత్తగూడ జనవరి28 (ప్రజాజ్యోతి)**

సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీ లో కొత్తగూడ కు చెందిన కాంగ్రెస్ నుండి భూక్య శంకర్, గుండం పల్లికి చెందిన పలువురు నాయకులు మంగళవారం చేరినట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు అశోక్ తెలిపారు. కొత్తగూడ జరిగిన ఈ కార్యక్రమం ల్లో ఆయన మాట్లాడుతూ... సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీ నుండి ఎస్పీ, చిన్నపాటి ముఠాగా ఏర్పడి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ యతేంద్ర కుమార్ వర్గములో చేరిపోయారు. భారత విప్లవోద్యమంలో ప్రతిఘటన పోరాటాన్ని పురోగమింప చేయడానికి ముందు బాగాన పనిచేస్తున్న పెద్ద చంద్రన్న పార్టీలో పాకాల కొత్తగూడ మండలంలోని కార్యకర్తలు నాయకులు చేరుతున్నట్లు ప్రకటించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో అనేక నిర్బంధాలు, కేసులు, జైళ్ల పాలై విప్లవోద్యమంలో కొనసాగుతున్న కార్యకర్తలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో కొనసాగుతామని ప్రకటించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరిన వారి పేర్లు. ముష్మి గ్రామపంచాయతీ నుండి భూక్య శంకర్ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ కొత్తగూడ మండల వైస్ ఎంపిపీగా పనిచేసి నిత్య నిర్బంధం కొనసాగిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగాడు. ఆ పార్టీకి రాజీనామా చేసి ప్రతిఘటన పోరాటాన్ని నడిపిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీ విప్లవ పంథాను చూసి భూక్య శంకర్ నాయకత్వంలో పలువురు చేరారు. అలాగే రాంపురం గ్రామపంచాయతీకి చెందిన కుందనపల్లి గ్రామానికి చెందిన మద్దెల రమేష్ నాయకత్వం లో పలువురు చేరారు. అలాగే గుండంపెల్లి గ్రామపంచాయతీకి చెందిన (గుడి తండాకు) చెందిన తీగల మహేందర్, తిమ్మాపురం గ్రామ పంచాయతీకి చెందిన సుంకర బోయిన యాకయ్య తదితరులు సిపిఐ(ఎంఎల్)



న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. గత 55 సంవత్సరాలుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గోదావరి లోయ పరివాక ప్రాంతంలో పనిచేస్తు వస్తుంది. ఆదివాసీలు, గిరిజనలు,పేద ప్రజలకు 10 లక్షల ఎకరాలు సాగు భూమిని సాధించి పెట్టిందన్నారు. అటవీ శాఖ దాడులు, దౌర్జన్యాలు, పంటను ధ్వంసం, తప్పుడు కేసులను, వ్యతిరేకిస్తూ ప్రజలకు అండగా నిలబడిందన్నారు. ఆదివాసి ప్రాంతంలో రోడ్డు సౌకర్యం, సాగు, తాగునీరు, గృహ, విద్యా, వైద్యం, విద్యుత్తు సౌకర్యాలు పోరాటాల ద్వారానే సాధించుకున్న మన్నారు. ఈ ప్రాంతాలు అభివృద్ధి జరిగాయి అంటే విప్లవకారుల నాయకత్వంలోనే జరిగిందనేది గుర్తించాలన్నారు. భూమి, భుక్త, విముక్తి కోసం జరిగే ఉద్యమాలలో ఆదివాసులు, గిరిజనలు, పేద ప్రజలు పిలుపునిచ్చారు. విప్లవ పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను, అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ గోపన్న, బండపల్లి వెంకటేశ్వర్లు, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సనప పొమ్మయ్య, ఎస్.కె బాబన్న, జోగా రణధీర్, సిద్దబోయిన జీవన్, గొగ్గల రాంబాబు, జే రామచంద్రు, బద్దుల పాపయ్య, గుండె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర బిజెపి నాయకులు కాసర్ల



**టేకుమట్ల జనవరి 28 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండలప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య తండ్రి బండారి రాజయ్య ఇటీవల మృతిచెందినారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర బిజెపి నాయకులు కాసర్ల అరవిందరెడ్డి,బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు మృతుని ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మృతికి గల కారణాలు తెలుసుకొనితీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతుని కుటుంబసభ్యులు ఎవరుఅధైర్య పడవద్దని భరోసా కల్పించారు.మృతుని కుటుంబానికి బిజెపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపినాయకులు దేశెట్టి సునీల్,బిజెపి పార్టీ అనుబంధ సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలు మానుకో

## పదేళ్ల పాలనలో ఎన్ని ఇండ్లు కట్టిచావు - పెద్ది

## పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట నియోజకవర్గంలో పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఎన్ని ఇండ్లు కట్టించావు చెప్పాలని, ఇకనైనా బుద్ధి తెచ్చుకొని చిల్లర రాజకీయ మానుకో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్ని తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.ఈ రోజు మంగళవారం నాడు పత్రిక ప్రకటనలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నిరుపేద కుటుంబానికి రూపాయలు ఐదు లక్షల రూపాయలతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాయ మాటలతో గద్దెనెక్కి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ని ఇండ్లు కట్టించావో చెప్పాలన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గతంలో మేము ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంలో ఇండ్ల నిర్మాణాలకు పట్టాలు అందించి ఇండ్లు లేని పేద ప్రజలకు మేలు చేస్తున్నామని అన్నారు, గతంలో నువ్వు ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చావో చెప్పాలన్నారు, గిర్నిబావి నుంచి నర్సంపేటకు ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకువస్తాను అని వ్యాపారులతో పాలాభిషేకం చేసుకున్న సుదర్శన్ రెడ్డి ఏది మరీ ఇండస్ట్రియల్ కారిడార్. మిర్చి పరిశోధన కేంద్రం తీసుకువస్తున్నా అన్నావు ఎక్కడ నీ మిర్చి పరిశోధన కేంద్రం, నర్సంపేటను ఇరిగేషన్ సర్క్యూట్ చేస్తా అన్నావు కదా ఏమైందని ప్రశ్నించారు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఉన్నాయని, ఇచ్చిన హామీలు మర్చిపోయి తుపాకి రాముడి మాటలు ఇలాగే మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వంపై మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై అవాకులు చెవాకులు మాట్లాడితే సహించేది లేదన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని గ్రామాల్లో ప్రజలు నుంచి విశేష స్పందన లభిస్తూ సభలు చాలా చక్కగా ప్రశాంతతమైన వాతావరణంలో జరుగుతున్నాయని గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతోనే ప్రజలకు ఇబ్బందులుపడ్డారన్న విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక నుంచి మా నాయకుడు గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తప్పుడు మాట మాట్లాడిన నీకు ప్రజలు చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# పోలీసు అధికారులు బాధ్యతారాహితంగా వ్యవహరించాలి

## కేసుల విచారణలో జాప్యం తగదు

## జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

**భూపాలపల్లి బ్యూరో జనవరి 28 (ప్రజా జ్యోతి):** పోలీసు అధికారులంతా బాధ్యతారాహితంగా వ్యవహరించాలని కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో అధునాతన సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని ఎస్పి పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# వరంగల్ రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు వడివడిగా అడుగులు





- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ
- నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో రూ. 1.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**వరంగల్ సిటీ, జనవరి 28(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో హైద్రాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ తెలిపారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ బల్దియా పరిధిలోని 12, 21, 24, 32, 41 వ డివిజన్లలో కోటి 50 లక్షల రూపాయల బల్దియా సాధారణ నిధులతో సి సి రోడ్ లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి, కార్పొరేటర్లు కావేటి కవిత, ముహమ్మద్ పుర్%న్, పోశాల పద్మ, పల్లం పద్మ, రామా తేజేశ్వి శిరీష్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, బల్దియా ఈఈ శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్, డిఈ రాజ్ కుమార్, ఏఈ హ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో తెలంగాణ రూపురేఖలు మార్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిధుల వరద కురిపించారని మంత్రి సురేఖ తెలిపారు. ఒక వైపు మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో పాటు మరోవైపు ప్రజల చిరకాల స్వప్నమైన భూగర్భ మురుగు కాలువల వ్యవస్థను సహకారం చేసేందుకు సర్వే చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే మొదటి విడతలో కొన్ని సంక్షేమ ఫలాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ పై సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ చికిత్స పరిమితిని 10 లక్షల వరకు పెంచడం తదితర పథకాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. రెండో విడతలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టి ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈనెల 26వ తేదీన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అనంతరం శాఖరాశి కుంట నుండి కీర్తి బార్ వరకు గల నాలాను పరిశీలించి నాలా కు ఆనుకొని ఉన్న స్థలం ఆక్రమణకు గురికాకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని, బల్దియా అధికారులను నాలాను శుభ్రం చేయాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**రాయపర్తి జనవరి 28. ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎనగందుల మహేందర్ తండ్రి ఎనగందుల నారాయణ మంగళవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, బైరు యాకన్న, గుడెల్లి వెంకటయ్య, పార్టీ ముఖ్య నాయకులు కోలా సంపత్, బిక్షపతి, బాధ రవి, బాధ సుధాకర్, రంగు కుమార్, తీర్మాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారక్షణే పోలీసుల కర్తవ్యం

## గూడూరు సీఐ సూర్యప్రకాష్

**కొత్తగూడ జనవరి28(ప్రజాజ్యోతి**

దుప్పట్లు పంపిణీ చేసిన పోలీసులు చలికాలంలో ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలకు సూచనలు ప్రజారక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని గూడూరు సీఐ సూర్యప్రకాష్ అన్నారు.మంగళవారం కొత్తగూడ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలల్లో మంత్రి సీతక్క చొరవతో నిరుపేదల కుటుంబాలకు గూడూరు సీఐ సూర్య ప్రకాష్,ఎస్సై కుశ కుమార్ లు దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగ గూడూరు సీఐ సూర్యప్రకాష్ మాట్లాడుతూ...చలికాలంలో ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి ముందస్తుగా చలిలో ఎక్కువగా తిరగకుండా నూలు వస్త్రాలు ధరిస్తూ వేడి నీళ్ళను తాగుతూ స్నానానికి కూడా వేడి నీళ్ళతో చేస్తూ జలుబు, దగ్గు, ఆస్తమా వంటి సమస్యలు తలెత్తితే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్జ సారయ్య, చల్ల నారాయణ రెడ్డి, రూప్ సింగ్, మొగిలి, రాజేశ్వర్, లావణ్య వెంకన్న,ప్రశాంత్, కానిస్టేబుల్ లు భరత్, ప్రశాంత్, కిషోర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గవిచర్ల ఆదర్శ పాఠశాలలో
# "పసి హృదయాలు పదిలమేనా..?

- ఆదర్శ పాఠశాలను ఆనుకొని పెద్ద పెద్ద కోనో కార్పస్ చెట్లు



మొదటి పేజీ తరువాయి

మొదట్లో అరబ్బు దేశాలలో ఈ మొక్కలు ఎక్కువగా పెంచేవారు.ఎడారుల్లో ఇసుక తుపానుల భారీ నుండి రక్షిస్తాయని,వాతావరణంలో వేడిని తగ్గిస్తాయని వీటి పెంపకాన్ని ప్రోత్సహించారు.కానీ ఈ చెట్ల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణుల సూచనల మేరకు వీటిని అక్కడ నిషేధించారు.మన రాష్ట్రంలో ఈ మొక్కలు పెంచడానికి కారణం ఈ మొక్కల పెంపకం సులువు అని అందంగా ఉంటాయని త్వరగా పెరుగుతాయని కాబోలు.కానీ ఈ మొక్కలు విడుదల చేసే కార్బన్ డయాక్సైడ్ వీటి పూల నుండి రాలే పుప్పొడి వాతావరణంలో కలిసి ఆ గాలిని పీల్చిన మనుషులకు,(ముఖ్యంగా ఆస్తమా రోగులకు,గతంలో కరోనా బారిన పడిన వారికి,హృద్రోగులకు)సమస్త జీవకోటికి ప్రమాదమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ మొక్క వలన ఎలాంటి ఉపయోగాలు లేవు.ఈ చెట్ల ఆకులను పశువులు కూడా తినవు.ఈ చెట్ల పై పక్షులు కూడా గూడుకట్టుకోవు.వీటివేర్లు చాలా బలమైనవి భూగర్భ జలాలను ఎక్కువగా తీసుకుంటుందని అంతర్భాగంలో వేసిన మంచినీటి పైపులు,డ్రైనేజీ పైపులలోకి సైతం చొచ్చుకు పోయి నష్టం కలిగిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.నెక్కొండ నుండి వరంగల్ కు వెళ్ళు ప్రధాన రహదారి పక్కనే దర్శనమిచ్చే గవిచర్ల ఆదర్శ పాఠశాల.పాఠశాల ఆవరణనే ఆనుకొని ఉన్న ఈ విషపూరిత చెట్లు సంబంధిత అధికారులకు గానీ,పాఠశాల యాజమాన్యానికి గాని,ప్రతిరోజు ఈ రహదారి వెంట ప్రయాణం చేసే మేధావులకు గాని కంటబడకపోవడం విడ్డూరం.ఈ పాఠశాలలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు దాదాపు 700 మంది విద్యార్థిని,విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని ఈ విషపూరిత చెట్లను తొలగించి వాటి స్థానంలో సొగసైన పూలను,ఫలాలను,చల్లటి నీడను,ప్రాణవాయువును ఇచ్చే చెట్లను పెంచి విద్యార్థుల ఆరోగ్యాన్ని వారి భవిష్యత్తును కాపాడాలని మండలంలోని గ్రామాల ప్రజలే కాకుండా వివిధ మండలాల ప్రజలు స్థానిక అధికారులను వేడుకుంటున్నారు.

## బిసి మండల అధ్యక్షుడుగా కాడెం బాబు ఏకగ్రీవంగా ఎన్నిక

**దోర్నకల్ జనవరి 28 (ప్రజాజ్యోతి)...**

దోర్నకల్ బీసీ మండల అధ్యక్షుడిగా చిలుకోడు గ్రామానికి చెందిన కాడెం బాబును ప్రధాన కార్యదర్శిగా కాసం వెంకన్నను జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు బండారి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిలుకోడు గ్రామంలో కాడెం బాబు నివాసంలో మంగళవారం ఎన్నికైనట్లు పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు బండారి వెంకటనారాయణకు కాడెం బాబు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కాడెం బాబు మాట్లాడుతూ మండలంలో బీసీలకు ఎక్కడ అన్యాయం జరిగిన న్యాయం జరిగేంత వరకు పోరాడతామని తెలిపారు. బీసీలందరూ ఐక్యంగా కలిసికట్టుగా ఉండాలని ఆ హక్కుల కోసం పోరాడాలని వారు చెప్పారు, ఈ కార్యక్రమంలో మంద వీరయ్య బీసీ సంఘ నాయకు లు పాల్గొన్నారు



# ఏజెన్సీ వైద్య సేవలు మెరుగుపర్చాలని కలెక్టర్ కు వినతి పత్రం

## వైద్యుల నిర్లక్ష్యం ఖరీదు కుటుంబరావు మరణం

## ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి



**వెంకటాపురం,జనవరి 28 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన తాటి. కుటుంబరావు ఆక్సిడెంట్ కు గురై సరైన సమయంలో వైద్యం అందక మరణించాడని ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ ను కలిసి ఏజెన్సీ వైద్యం పైన వినతిపత్రం అందించారు.ఈ మధ్య కాలంలో ప్రభుత్వ వైద్య శాలలు ఒకచోట నుండి మరొక చోటికి రోగులను,క్షత గాత్రులను తరలించే రవాణా కేంద్రాలుగా మారినాయని తెలిపారు.ఒక మారుమూల గ్రామం నుండి పాము కాటుకు గురై మండలంలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్తే వైద్యులు నలభై కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేస్తారు.అక్కడ వైద్యులు చూసి డెబ్బై కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు ఆసుపత్రికి పంపిస్తారు.అక్కడ వైద్యులు హన్మకొండ ఎం.జి.ఎంకు తరలిస్తారని వివరించారు.ఈలోపు ఆక్సిడెంట్ కు గురైన క్షత గాత్రుడు,పాము కాటుకు గురైన వాడు,ఇతర రోగులు మార్గ మధ్యలోనే మరణిస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యుల పైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.కనీసం గ్రామీణ ఆర్.ఎం.పి వైద్యులు చేసే ప్రథమ చికిత్స కూడా అందివ్వడం లేదని అన్నారు.వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఉన్న ప్రజలకు అత్యవసర ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందక వేల ప్రాణాలు ప్రయాణ మార్గంలోనే గాల్లో కలుస్తున్నాయి అన్నారు.వైద్యుల నిర్లక్ష్యం పేద మధ్యతరగతి ప్రజలకు శాపంగా మారిందని కలెక్టర్ కు తెలిజేశారు.అనంతరం నర్సింహా మూర్తి మాట్లాడుతూ..పట్టణాలోన్నే నాణ్యమైన వైద్యం దొరుకుతుందా..,? పట్టణాల్లోనే వైద్య,విద్య చదివిన వైద్యులు ఉంటారా.? గ్రామీణ మండలాల్లో పని చేసే వైద్యులు వైద్య విద్యను అభ్యసించిన వారు కాదాఅని నిలదీశారు.ప్రజా పాలనలో ప్రభుత్వ వైద్యం అందక ఏజెన్సీ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కరోనా సమయం లో క్లినికల్ పరీక్షలు జరగని కోవి షీల్డ్,కో వాగ్జిన్ లాంటి వాక్సిన్స్ ఇవ్వడంతో పెద్ద,చిన్న అనే తేడా లేకుండా గుండెపోటు మరణాలు ఎక్కువ అవుతున్నాయి.గుండె పోటుకు గురైన వారిని వందల కిలోమీటర్లు దూరంలో ఉన్న వైద్యశాలకు తీసుకెళ్లే లోపే చనిపోతున్నారని అన్నారు. మారుమూల మండలాల్లో పని చేస్తున్న వైద్యులు వైద్య వృత్తిని అభ్యసించలేదా..అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనే 70 శాతం ప్రజలు ఉన్నప్పుడు అధికశాతం ఉన్న గ్రామీణ ప్రాంతంలో వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలం అవుతోందని విమర్శించారు.ప్రజలు ఓటేసి ప్రభుత్వాలను ఏర్పాటు చేసేది ఆరోగ్య సేవలు అందక చనిపోవడానికేనా అని ప్రశ్నించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్యం అందక మరణించే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందక సంభవిస్తున్న మరణాలకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని నర్సింహా మూర్తి డిమాండ్ చేశారు.మారుమూల మండలాలకు వైద్యులు ఎవరూ రావడానికి ఇష్టపడడం లేదని కలెక్టర్ దివాకర టి ఎస్ తెలిపారని అన్నారు.త్వరలోనే వైద్యులను నియమిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేసారు.వాజేడు మండలం చెరుకూరు గ్రామం లో వలస గిరిజనేతరుడు చేస్తున్న అక్రమ నిర్మాణాన్ని తొలిగించాలని కూడా కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. ఎల్.టి.ఆర్ పెసాచట్టాల అమలు జరిగేలా చూస్తా అని కలెక్టర్ తెలిపారని అన్నారు. రామచంద్రపురం ఆదివాసి రైతులు గిరిజనేతరుల పట్టా ల్యాండ్స్ పై ఇసుక క్వారీ అనుమతులు పొందాలని చూస్తున్నారని ఈసి అనుమతులు ఇవ్వొద్దని కలెక్టర్ ను కోరినమాని అన్నారు.చెరుకూరు, రామచంద్రపురం గ్రామాల ఆదివాసీలు కార్యక్రమం లో పాల్గొన్నారు.

# 30న రామప్ప దేవాలయ హుండీల లెక్కింపు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచప్రసిద్ధి చెందిన యునెస్కో గుర్తింపు పొందిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీలు ఈనెల 30 గురువారం రోజున ఉదయం 11 గంటలకు రామప్ప దేవస్థాన మంటపం నందు విప్పి లెక్కించుటకు నిర్ణయిండం జరిగిందని రామప్ప దేవాలయ కార్యనిర్వహణ అధికారి బిల్లా శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రామప్ప దేవాలయం హుండీల లెక్కింపు రెవెన్యూ అధికారులు,పోలీస్ అధికారుల సమక్షంలో లెక్కించనున్నట్లు రామప్ప దేవాలయ కార్యనిర్వహణ అధికారి బిల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.

# పర్యావరణ అనారోగ్య సమస్యలు కలిగించే కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలి

**అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు**

**మహాముత్తారం,జనవరి 28. ప్రజాజ్యోతి**



మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న కోనోకార్పస్ మొక్కలను అధికారులు వెంటనే తొలగించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు అన్నారు. కోనోకార్పస్ చెట్లు పర్యావరణ ఆరోగ్య సమస్యలకు కారణం అవుతున్నాయని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హరితహారంలో భాగంగా గ్రామపంచాయతీ నర్సరీలలో పెంచారని, రోడ్లకు ఇరువైపులా అందం ఆకర్షణీయత కోసం నాటారని తెలియజేశారు. ప్రభుత్వానికి పర్యావరణ శాస్త్రవేత్తలు ఈ మొక్కల వలన శ్వాస కోస వ్యాధులు, జలుబు, దగ్గు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వెంటనే ఈ కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని ప్రభుత్వం ఇదివరకే ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇంకా వాటిని అధికారులు తొలగించ లేదన్నారు. భూపాలపల్లి పట్టణంలో మెయిన్ రోడ్డు డివైడర్ మధ్యలో ఉన్న ఈ కోనోకార్పస్ మొక్కల వలన అనారోగ్య సమస్యలు కలుగుతున్నాయని అక్కడ అధికారులు కొద్ది రోజుల క్రితం తొలగించారని గుర్తు చేశారు. వెంటనే మండల ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ మరియు ఆ రోడ్డుకు ఇరువైపులా ఉన్న కోనోకార్పస్ మొక్కలు తొలగించి వాటి స్థానంలో నీడ నిచ్చే మరో మొక్కలు నాటాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు కోరారు.

# పదవ తరగతిలో ములుగు జిల్లా 100 శాతం ఉత్తీర్ణత కోసం కృషి చేయాలి

**– డిసిఇబి కార్యదర్శి ఈ. సూర్యనారాయణ**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా విద్యార్థులు మార్చిలో నిర్వహించబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా హెడ్ మాస్టర్లు,ఉపాధ్యాయులు కృషి చేయాలని డిసిఇబి కార్యదర్శి సూర్యనారాయణ అన్నారు.ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రతిరోజు ఉదయం,సాయంత్రం ఒక గంట అదనంగా తరగతుల నిర్వహణ కోసం గతంలోనే ఉత్తర్వులు ఇచ్చామని, పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో మరింత ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేయటం కోసం 40 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక డిసిఇబి ద్వారా తయారు చేసి ముద్రించి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగిందని అన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు 40 రోజుల ప్రత్యేక ప్రణాళికను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని,ఫిబ్రవరి 17వ తేదీ నుండి పూర్తి సిలబస్ తో వార్షిక పరీక్ష మాదిరిలో గ్రాండ్ టెస్ట్ నిర్వహించ బడుతుందని, మార్చి 6వ తేదీ నుండి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించ బడతాయని అన్నారు. విద్యార్థులు 100 శాతం పాఠశాలకు హాజరయ్యేలా, పూర్తి సిలబస్ ను పునశ్చరణ చేసేలా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ,ఉదయం వేళలో వేక్ అప్ కాల్స్ చేయాలని అన్నారు.ఉదయం సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులలో రోజు వారి తరగతులలో విద్యార్థులకు సబ్జెక్టు ఉపాధ్యాయులు వారివారి సబ్జెక్టులో పునశ్చరణ తరగతులు నిర్వహించి మాదిరి వార్షిక ప్రశ్నాపత్రాల పై విద్యార్థులకు అభ్యాసం చేయించాలని,17వ తేదీ నుండి నిర్వహించే గ్రాండ్ టెస్ట్ కు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని సూచించారు.

# మేడారం మినీ జాతర పనులలో వేగం పెంచాలి

**– ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ జాతర సమీపిస్తున్నందున పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం చింతల్ క్రాస్ రోడ్,కన్నెపల్లి, మేడారంలో జరుగుతున్న పనులను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కన్నెపల్లి సారలమ్మ దేవాలయ పరిధిలో అన్ని పనులు,చింతల్ క్రాస్ రోడ్ వద్ద పార్కింగ్ స్థలాలు, జంపన్నవాగు వద్ద స్నాన ఘట్టాలు,డ్రెస్ చేంజింగ్ రూమ్స్,శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ పరిధిలో విఐపి,వివిఐపి పార్కింగ్ తదితర పనులలో వేగం పెంచి ఫిబ్రవరి 3వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీర భద్రం,పంచాయతీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, ఇరిగేషన్ ఈఈ నారాయణ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల రుణమాఫీ కాకుండా కారకులైన అధికారులను సస్పెండ్ చేయాలి

**-కాపులకనపర్తి సొసైటీలో అధికారులు వెంటనే విచారణ చేయాలి**
**-రుణమాఫీ అయిన రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలి**
**-అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ డిమాండ్**

**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని కాపులకనపర్తి రైతు సేవా సహకార సంఘం సొసైటీలో రుణమాఫీ కానీ రైతులతో అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగింది.మంగళవారం రోజున రైతు సంఘం ఆధ్వర్యంలో సొసైటీ ముందు రుణమాఫీ కాకుండా అయిన రైతులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో రైతులందరికీ వెంటనే రుణమాఫీ చెల్లించాలని కొంతమందికి రుణమాఫీ అయిన రైతులకు కూడా కొత్త రుణాలు ఇవ్వాలని అన్నారు.అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ...కాపులకనపర్తి సొసైటీలో 970 మందికి రుణమాఫీ అయిందని ప్రకటించింది గాని,మిగతా 930 మందికి రుణమాఫీ ఎందుకు కాలేదని అన్నారు.రుణమాఫీ కాకుండా ఎన్ని రోజులు అయినా అధికారులు వెంటనే సస్పెండ్ చేయాలని రుణమాఫీ అయిన రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలని ఇప్పటికే రైతులు పంటలకు పెట్టుబడి పెట్టి ప్రైవేటు వ్యక్తులను దగ్గర తీసుకున్న



అప్పుగా తీసుకున్న రూపాయలు అప్పుతో పెరిగిపోతున్నదని రైతులు విపరీతంగా అప్పులపాలు కావడానికి కారణం ప్రభుత్వమే కాబట్టి వెంటనే రైతులందరికీ రెండు లక్షల రూపాయలు అకౌంట్ లో జమ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ఈ సొసైటీలో సంబంధించిన అధికారులు రైతుల యొక్క రుణమాఫీ కాకుండా ఉన్న అధికారులపై విచారణ చేసి వాళ్ళ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులందరిని సమీకరించి సొసైటీ ముందు ఆందోళన చేపడుతామని అన్నారు.ఈ ఆందోళనకు ప్రభుత్వ అధికారులె బాధ్యత వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గోనే రామచందర్,చెవ్వ కుమారస్వామి, బుల్లికుంట రాజు,సొల్తి సాంబయ్య,కందుల సారంగం, ఎల్లన్న,సుధాకర్,వెంకన్న,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

## "లక్కమారి కాపు సంఘం"
## సంగెం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక..!

**- అధ్యక్షులుగా కొట్టం రాజు ప్రధాన కార్యదర్శిగా గోనే కుమారస్వామి**

**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని మొండ్రాయి గ్రామంలో మంగళవారం రోజున మండలంలోని అన్ని గ్రామాల కమిటీ సభ్యుల సమక్షంలో సంగెం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి గూడా సుదర్శన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ..కులస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ గ్రామాల్లో మిగితా వారికి ఆదర్శంగా నిలువాలన్నారు.అనంతరంకమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు **సంగెం మండల లక్కమారి కాపు కమిటీ:** గౌరవ అధ్యక్షులు కడుదురి సంపత్,ముఖ్య సలహాదారుడు పొన్నాల నర్సిరెడ్డి,అధ్యక్షులుగా కొట్టం రాజు,ఉపాధ్యక్షులుగా అనుముల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గోనే కుమారస్వామి, కోశాధికారిగా పెంతల సంపత్,సహాయ కార్యదర్శిగా కూస కర్నాకర్, పాలక వర్గ సభ్యులుగా



సింగిరెడ్డి చంద్రశేఖర్,సింగిరెడ్డి శంకర్, కూస రాజు,అనుముల భిక్షపతి,పెంతల రాజు,ఉరటి కొమురెల్లి,పెంతల అనిల్,అనుముల రవి,గోనె ప్రతాప్,అనుముల చంద్రమౌళి,ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఏడాకుల మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి కూస రవీందర్,రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి,కార్యవర్గ సభ్యులు కూస సంపత్,మొండ్రాయి అధ్యక్షుడు పెండ్లి రాజు కుమార్,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు కులసభ్యులు పాల్గొన్నారు

# ప్రజా పాలనలో రైతులకు భరోసా అమలు

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**
**కాంగ్రెస్ శ్రేణుల హర్షం**

**పాలకుర్తి జనవరి 27( ప్రజా జ్యోతి)** రైతు రాజ్యం అంటేనే కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతులకు భరోసా అమలు చేసిన సీఎం కు కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలభిషేకం, సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుకు భరోసా ఉంటుందని,గత పాలకులు రైతుబంధు పేరుతో ప్రభుత్వ ఖజానాను లూటి చేశారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రైతులు కన్నీరు పెట్టారని, ఎద్దు ఏడ్చిన రైతు ఏడ్చిన రాజ్యం మనగడలో లేదని ఆ సామెతను బిఆర్ఎస్ ప్రభుత్వం నిజం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని సుఖశాంతులతో ముందుకు సాగుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పాలనంత అవినీతిమయమని అక్రమాల రాజ్యాని విమర్శించారు రైతుబంధు పేరుతో ప్రభుత్వ ఖజానాను లూటి చేసి గుట్టలు చెట్లు పుట్టలకు స్మశానాలకు నిధులు ఇచ్చి దోపిడీ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రైతు శ్రేయస్ కోసం మరింత కృషి చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న విప్లవాత్మ కమైన నిర్ణయాలతో బిఆర్ఎస్ బెంబేలెత్తిపోతుందన్నారు రాబోవూ రోజుల్లో కాంగ్రెస్ చేపట్టే సంక్షేమ పథకాలకు బిఆర్ఎస్ పార్టీ ఉండదని, నాయకులు అయోమయంలో ఉన్నారని, ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్ ఎక్స్ ఎంపీపీ లు గద్దం యకసోమయ్య కారు పోతుల శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు కమ్మగారి నాగయ్య సీనియర్ నాయకులు గంగు కృష్ణమూర్తి పెనుగొండ రమేష్ గాదపాక ఎల్లయ్య పన్నీర్ వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్ బీసీ సెల్ మండలాధ్యక్షులు బైకాని ఐలేష్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పెల్లి మనెమ్మ తదిర సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## టౌన్ప్లానింగ్ అధికారి చేతిలోనే పెత్తనమా...?

నర్సంపేట/ప్రజాజ్యోతి : అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామంటూ అధికారులు, ఉన్నతాధికారులు నిత్యం చెప్పే మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. కొందరు టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారం ఉన్నతాధికారుల కు తలనొప్పిగా మారింది. అక్రమార్కులతో టౌన్ ప్లానింగ్ అధికారులు కుమ్మకై లక్షలకు లక్షలు దండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణం అని ముందే తెలిసినా పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు భవనం ఐదు అంతస్తుల ఎత్తుకు లేవగానే అక్కడ



వాలిపోతూ..అక్రమ నిర్మాణం అంటూ చెప్పి భవన యజమానులతో కుమ్మక్కు అవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో యజమానులతో ఒప్పందానికి వచ్చి పేరుకు మాత్రమే తూ..తూ మంత్రంగా కూల్చివేతలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కూల్చివేతలు చేపట్టిన భవనాలకు సైతం మరమ్మతులు చేపట్టి నిర్మాణాలను పూర్తి చేసుకుంటున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఉన్నతాధికారులకు కూల్చివేతలు చేపట్టినట్లు మస్కా కొడుతున్నారు. దీంతో నర్సంపేట పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. నర్సంపేట టౌన్ప్లానింగ్ అధికారుల లీలలు అన్నీ.. ఇన్నీ కావు. మరీ ముఖ్యంగా నర్సంపేట టౌన్ప్లానింగ్, ఉన్నతాధికారులనే బురిడీ కొట్టిస్తున్నారు.నర్సంపేట పట్టణ లో జీ౦2 అనుమతులు తీసుకున్న భవన యజమాని ఏకంగా ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. దీంతో జి డబ్ల్యు ఎం సి అధికారులకు ఫిర్యాదు అందడంతో భవన యజమానికి నోటీసులు ఇచ్చి భవనం కూల్చివేతలుచెప్పడతాన్నారు . అయితే ఇక్కడే ఓ గమ్మత్తు ఉంది,అక్రమంగా నిర్మించిన అంతస్తులను కూల్చివేయాలి. కానీ టౌన్ప్లానింగ్ అధికారులు పలుచోట్లా అంతస్తులో ఉన్న భవనాలకు తూ..తూ మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారన్న వాదనలు వినిపిస్తున్నారు. అక్రమ భవన నిర్మాణ యజమానులతో కుమ్మకైన అధికారులు పేరుకు మాత్రమే కూల్చివేతలు చేపడతున్నట్లు బిల్డప్ ఇచ్చారని పలువురు వాపోతున్నారు.

**కూల్చివేతలతో ప్రయోజనం ఏమిటీ..?**

అక్రమ నిర్మాణాలు జరిగినప్పుడు కూల్చివేతలు చేపట్టే అధికారం టౌన్ప్లాంగ్ అధికారులకు ఉంటుంది. ఇదే ఇప్పుడు వారికి కాసుల పంట పండిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముందే క్షేత్ర స్థాయిలో భవనం యొక్క నిర్మాణ పనులను పరిశీలించే, టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ భవనం అక్రమంగా నిర్మిస్తున్నారని తెలుసు. అయినా ముడుపులకు ఆశపడి ఆ అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోరు. అయితే ఉన్నతాధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపడుతున్నట్లు బిల్డప్ ఇస్తారు. తీరా అక్కడికి వెళ్లి ఒకటి రెండు చోట్ల అక్కడక్కడ కూల్చివేసి డిమాలిజేషన్ చేసినట్లు ఉన్నతాధికారులకు రిపోర్టులు పంపుతున్నారు. దీంతో అక్రమ నిర్మాణ పనులు కొద్ది రోజులు ఆగినా.. వారం పది రోజుల్లో భవన యజమానులు తిరిగి మరమ్మతులు చేపట్టి అక్రమ భవనాలను పూర్తి చేసుకుంటున్నారు. దీనివల్ల జి డబ్ల్యు ఎం సి ఆదాయానికి రెండు విధాల గండిపడుతుంది. ఇలాంటి కూల్చివేతలు చేపట్టడం వల్ల ఎవరికి ప్రయోజనం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.








# ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారి పట్ల కఠినంగా వుండాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 28, ప్రజా జ్యోతి.**

ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు ఏ. ఎస్పీ , ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ , డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పొలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది సమన్వయంతో పనిచేసి కొద్ది వరకు నేరాలను నియంత్రించగలిగామని. ఇదే స్పూర్తితో గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని మరింత మెరుగైన పనితీరు ప్రదర్శిద్దామని, బాధ్యాయుతంగా పనిచేయాలని. నేరాలను కట్టడి కోసం ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలని. మహిళలకు సంబందించే వచ్చే కేసుల పట్ల అధికారులు తక్షణమే స్పందించాలని పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తూ సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు, షేక్ సలీమా, రవీందర్, ఏ. ఎస్పీ చేతన్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# నూతన బస్టాండ్ కు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన వరంగల్ ఎంపీ





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 28, ప్రజా జ్యోతి.**

కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఏడిఆర్ఎం గోపాల్ లతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య స్థలాన్ని పరిశీలించారు. ముందుగా అధికారులతో కలిసి మ్యాప్ ద్వారా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. 30 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఎన్నో సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలియజేశారు. కాజీపేట నూతన బస్టాండ్ ఏర్పాటు కోసం ఈరోజు అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించామని వెల్లడించారు. ఏడాదిలోపు కాజీపేట నూతన బస్టాండును ప్రారంభించకపోతున్నామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని విమర్శించారు. విస్తృతమైన రైల్వే కనెక్షన్‌లలో కీలకమైన జంక్షన్ కాజీపేట అని పేర్కొన్నారు. బస్టాండు ఏర్పాటుతో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. పార్లమెంట్ లో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి గారు రైతు భరోసా ఎక్కడ..?

**టింగ్ టింగ్ మనే.. చప్పుడు వినిపించేదేమి..?**

**మాయ మాటలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుంది.**

**సోషల్ మీడియా కన్వీనర్ మాట్ల రాజ్ కుమార్ ఫైర్**

**కమలాపూర్ జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్.**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 26 జనవరి సందర్భంగా సభలో మాట్లాడుతూ 26 అర్ధరాత్రి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పేరుతో 6 వేల రూపాయలు జమ చేస్తున్నామని రాత్రి నుండి టింగ్, టింగ్ మనే చప్పుడు ఫోన్లో వినిపిస్తుందని చెప్పి నేటికీ 3 రోజులు పూర్తి కావస్తున్న రైతుల ఖాతాలో డబ్బులు వేయని ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మాట్ల రాజ్ కుమార్ ఎద్దేవా చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలను కెసిఆర్ కంటికి రెప్పలా కాపాడుకుంటే,సీఎం రేవంత్ రెడ్డి మాత్రం అబద్ధాల మాటలు



చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం పెట్టే రైతన్నకు ఆశ చూపించి కూడు లాక్కునేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని తక్షణమే డబ్బులు విడుదల చేయాలని లేని పక్షంలో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పుతామని స్పష్టం చేశారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ అధికారికి సన్మానం

**పరకాల, జనవరి 28, ప్రజా జ్యోతి.**



76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లాలో ఎంపిక చేసిన ఉత్తమ ఉద్యోగులకు పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అదనపు ప్రోగ్రాం అదికారిగా పని చేస్తున్న ఇందిరకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న సందర్భంగా మండల ప్రజా పరిషత్ పరకాల కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజియస్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు శైలశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు వెంకట లక్ష్మణ్, సుమలత, రిజ్వానా , శ్రీనివాస్, దినేష్ అంజలి ప్రవీణ్ కుమార్, రమేష్, కిరణ్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లు బాబు , కోమల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనుగొండలో ఎక్సైజ్ దాడులు

**20 లీటర్ల గుడుంబా స్వాధీనం. నలుగురు అరెస్ట్.**

**పరకాల, జనవరి 28, ప్రజా జ్యోతి.**



గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలంలోని గీసుకొండ, మనుగొండ, ఎలుకుర్తిలలో దాడులు నిర్వహించి మనుగొండకు చెందిన మదాసి చిన్న ఐలయ్య, గుర్రం దేవి, ఎంబడి మల్లమ్మ, సిద్దె భాగ్యమ్మలను అరెస్ట్ చేసి వారివద్ద నుండి (20) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో ఎస్సై జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, రవీందర్, సమ్మయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు పై గ్రామస్తుల ఆగ్రహం..!

**గూడూరు గ్రామంలో సోలార్ ప్రాజెక్ట్ విరమించుకోవాలి**

**అధికారులకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు**

**కమలాపూర్ జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్ట్ విరమించుకోవాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులకు వినతిపత్రం అందించారు. మంగళవారం కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, డిప్యూటీ ఎమ్మార్వో శోభ,గ్రామ కార్యదర్శి స్వప్నప్రియలకు గ్రామస్తులు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేసే ప్రాంతంలో యువకులు ఉద్యోగాల కోసం నిరంతరం వ్యాయామాలు చేస్తుంటారని ఇప్పటికే ఆ ప్రదేశంలో ఐకెపి నిర్వహణ జరుగుతుందని ఈ మైదానంలోనే చుట్టుపక్కల ఉన్న రైతులు ధాన్యం ఆరబోసుకునే వారని ఇప్పుడు సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తే ఇక్కడ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వెంటనే సోలార్ ప్రాజెక్టును వెనక్కి తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాక లక్ష్మీ రవీందర్, భారత రాష్ట్ర సమితి గ్రామ ప్రెసిడెంట్ సంఘని సాంబయ్య, గ్రామస్తులు నరిగే రాజ్ కుమార్, కుమ్మరి బాబు, మామిడి శెట్టి శేఖర్, వంగ అశోక్, కుమ్మరి ప్రకాశం, పున్నం, శివ, అఖిల్, రామ కృష్ణ, శ్రీకాంత్ తదితరు లు పాల్గొన్నారు.



